ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.03.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యవస్థాపకులకు మరింత ప్రయోజనం చేకూర్చడానికి ప్రభుత్వం స్టాండ్-అప్ ఇండియా పునరుద్ధరించిన పథకాన్ని ప్రారంభించనుంది.

2. బీహార్, ఒడిశా, హర్యానాలోని 11 రాజ్యసభ స్థానాలకు ఈరోజు పోలింగ్ జరగుతుంది.

3. రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు అలవాటుగా మారిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

4. ఒడిశాలోని కటక్ SCB మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని ట్రామా కేర్ సెంటర్‌లో ఈరోజు తెల్లవారుజామున జరిగిన భారీ అగ్నిప్రమాదంలో పది మంది మరణించారు.

---------------------------

**LS - SITHARAMAN**

దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యవస్థాపకులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం స్టాండ్-అప్ ఇండియా పునరుద్ధరించిన పథకాన్ని ప్రారంభించనుంది. ఈరోజు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, నిర్మలా సీతారామన్... 2016 ఏప్రిల్‌లో ప్రారంభించిన స్టాండ్-అప్ ఇండియా పథకం గత సంవత్సరం మార్చిలో ముగిసిందని అన్నారు. ఈ పథకాన్ని నీతి

ఆయోగ్, ఇతర విభాగాలు అధ్యయనం చేశాయని, లబ్ధిదారులకు మరిన్ని ప్రయోజనాలను అందించడానికి దీనిని తిరిగి రూపొందిస్తున్నామని ఆమె చెప్పారు.

**NSD**

-----------------------------

**RAJYA SABHA- ELECTION**

బీహార్, ఒడిశా, హర్యానాలోని 11 రాజ్యసభ స్థానాలకు ఈరోజు పోలింగ్ జరగుతుంది. 26 మంది నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల కమిషన్ గత నెలలో నోటిఫికేషన్ జారీ చేసింది.

బీహార్‌లో ఐదు రాజ్యసభ స్థానాలకు పార్టీల సంఖ్యా బలం ఆధారంగా, NDA నాలుగు సీట్లు గెలుచుకోవడం ఖాయం అని భావిస్తున్నారు. అయితే, ఐదవ స్థానానికి పోటీ చాలా ఆసక్తికరంగా మారింది.

అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్, RJD అభ్యర్థికి మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఎన్నిక మరింత ఆసక్తికరంగా మారింది.

ఒడిశాలో, రాజ్యసభకు నలుగురు సభ్యులను ఎన్నుకోవడానికి ఓటింగ్ జరుగుతుంది. ఐదుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 147 మంది ఎమ్మెల్యేలు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

హర్యానాలో, రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.

**NSD**

-----------------------------

**ELECTION**

అస్సాం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ ఈ రోజు విడుదల కానుంది.

అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే దశలో జరుగుతాయని, పశ్చిమ బెంగాల్‌లో మాత్రం పోలింగ్ రెండు దశల్లో జరుగుతుందని భారత ఎన్నికల సంఘం నిన్న ప్రకటించింది. నిన్న న్యూఢిల్లీలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తూ, అస్సాం, కేరళం,

పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుందని, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించబడుతుంది. ఈ నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది.

తమిళనాడుకు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 30న విడుదల అవుతుంది. పశ్చిమ బెంగాల్‌లో పోలింగ్ రెండవ దశకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 2న విడుదల అవుతుంది.

**NSD**

**------------------------------**

**MORN.EC-BY-POLLS**

ఆరు రాష్ట్రాల్లోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలను ఎన్నికల సంఘం ప్రకటించింది. గోవాలోని పోండా, గుజరాత్‌లోని ఉమ్రేత్, కర్ణాటకలోని బాదామి, దావణగెరె దక్షిణం, మహారాష్ట్రలోని రాహురి, బారామతి, నాగాలాండ్‌లోని కోరిడాంగ్, త్రిపురలోని ధర్మనగర్ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడదల చేసింది. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ... గోవా, కర్ణాటక, నాగాలాండ్, త్రిపుర ఉప ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఏప్రిల్ 9న జరుగుతుందని తెలిపారు. గుజరాత్, మహారాష్ట్ర ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 30న జారీ అవుతుందని, పోలింగ్ ఏప్రిల్ 23న జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుందని ఆయన తెలిపారు.

**S/B – GYANESH KUMAR**

**NSD**

**------------------------------**

**ECI-WB TRANSFERS**

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌తో సహా నలుగురు సీనియర్ పోలీస్ అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధతను సమీక్షించిన అనంతరం, 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సిద్ధ్ నాథ్ గుప్తాను పశ్చిమ బెంగాల్‌కు కొత్త

డీజీపీగా నియమించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. 1996 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అజయ్ కుమార్ నంద్‌ను కోల్‌కతా పోలీస్ కమిషనర్‌గా నియమించారు.

**NSD**

------------------------------

**RAJYA SABHA-KIREN RIJIJU**

రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు అలవాటుగా మారిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఆ సంస్థల రాజ్యాంగ అధికారాలకు సంబంధించిన అంశాలతో ప్రభుత్వానికి గానీ, పార్లమెంటుకు గానీ ఎటువంటి సంబంధం లేదని చెప్పారు.

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఎన్నికల సంఘం సీనియర్ అధికారులను బదిలీ చేయడంపై రాజ్యసభలో జరిగిన తీవ్ర వాగ్వాదం అనంతరం, TMC సభ్యులు సభ నుండి వాకౌట్ చేసిన సందర్భంలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రస్తుతం లేవనెత్తిన అంశం ఒక రాజ్యాంగ సంస్థకు సంబంధించినదని, దాని నిర్ణయాలలో ప్రభుత్వానికి గానీ, పార్లమెంటుకు గానీ ఎటువంటి పాత్ర లేదని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

న్యాయస్థానాలు, ఎన్నికల సంఘం వంటి సంస్థల నిర్ణయాలను సభ్యులు ప్రశ్నించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నికల సంఘానికి స్వతంత్ర అధికారాలు ఉన్నాయని, అది స్వతంత్రంగానే పనిచేస్తుందని మంత్రి తెలిపారు.

**NSD**

------------------------------

**REV. CUTTACK MEDICAL FIRE**

ఒడిశాలో, కటక్‌లోని SCB మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని ట్రామా కేర్ సెంటర్‌లో ఈరోజు తెల్లవారుజామున జరిగిన భారీ అగ్నిప్రమాదంలో పది మంది మరణించారు. దాదాపు పదకొండు మంది ఆసుపత్రి సిబ్బంది గాయపడ్డారు. ట్రామా కేర్ విభాగం మొదటి అంతస్తులో ఈ ఉదయం 3 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయని, షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

ఒడిశా ఆరోగ్య మంత్రి ముఖేష్ మహాలింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. 10 మంది మరణించారని, మృతుల బంధువులకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి, గాయపడిన వారికి సరైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల్లో ఎక్కువ మంది ట్రామా కేర్ ఐసియులో చేరిన రోగులే ఉన్నారు.

**NSD**

**------------------------------**

**REV. PREZ - ODISHA FIRE INCIDENT**

ఈ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు.

మృతుల కుటుంబాలకు ఉప రాష్ట్రపతి సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు.

ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రధానమంత్రి మోదీ సంతాపం తెలిపారు. మరణించిన ప్రతి ఒక్కరి బంధువులకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

**NSD**

**------------------------------**

**JAISHANKAR- CYPRUS FM**

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బ్రస్సెల్స్ లో సైప్రస్ విదేశాంగ మంత్రి కాన్స్టాంటినోస్ కోంబోస్‌తో సమావేశమయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మార్గాలను చర్చించామని, పశ్చిమాసియాలోని పరిస్థితిపై అభిప్రాయాలను పంచుకున్నామని డాక్టర్ జైశంకర్ తెలిపారు. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో సైప్రస్ మద్దతును తాను అభినందిస్తున్నానని జైశంకర్ అన్నారు.

**NSD**

-----------------------------

**GK::DIVYA DPP**

**16.03.2026**

**RAJYA SABHA-KIREN RIJIJU**

Union Parliamentary Affairs Minister Kiren Rijiju said that the Trinamool Congress (TMC) and Congress party are habitual in targeting the Constitutional bodies and the matters related to their constitutional authority has nothing to do with government or the Parliament.

Mr Rijiju made these remarks after a TMC walkout in the Rajya Sabha during the heated exchange, over the transfer of senior officers in West Bengal by the election Commission ahead of state assembly election.

Defending the Election Commission decision, Kiren Rijiju said the matter being raised was related to a constitutional body, and neither the government nor Parliament had any role in its decisions.

He said it was not right for members to question the decisions of institutions like the courts and the Election Commission in the House. The Minister said the Election Commission has its own powers under the Constitution and works independently.

The Minister further added that constitutional institutions should be respected and accused the TMC and Congress Party of repeatedly attacking such institutions, which is not right.

Mr Rijiju added that raising such issues in the House had also led to a waste of Parliament's time.

He also cautioned members against routinely questioning decisions of bodies such as the courts and the Election Commission on the floor of the House.

The minister further alleged that the Opposition's conduct had resulted in a waste of valuable parliamentary time and said that the House's proceedings should not be disrupted over issues outside its domain.

**SANJEEV/1155 HRS**

**MK :: JAIRAJ MP-I**

**16.03.2026**

**RAJYA SABHA- ELECTION**

Polling is to be held today for 11 Rajya Sabha seats in Bihar, Odisha and Haryana. Twenty-six leaders have been elected unopposed. The Election Commission had issued a notification last month for biennial polls for 37 Rajya Sabha seats in 10 states.

Our Patna correspondent reports that in Bihar, voting for the five Rajya Sabha seats will held. Based on the numerical strength of parties, the National Democratic Alliance (NDA) is considered certain to win four seats. However, the contest for the fifth seat has become quite interesting.

The election has become more competitive after the All India Majlis-e-Ittehadul Muslimeen, led by Asaduddin Owaisi, announced its support for the RJD candidate. While the NDA's victory on four seats appears assured, it will need cross-voting from three MLAs to secure the fifth seat. On the other hand, the Rashtriya Janata Dal candidate Amarendra Dhari Singh still needs six more votes to win. After AIMIM's support, his chances of victory have increased. At present, both alliances are claiming victory.

In Odisha, voting will take place to elect four members to the Rajya Sabha, with five candidates in the fray. Voting will take place in the State Assembly where 147 MLAs are eligible to cast their votes. Political parties organised training sessions for their members to ensure proper voting and avoid invalid ballots. The polling is being closely watched amid concerns over possible abstentions or defiance of the party whip.

In Haryana, election is being held for two Rajya Sabha seats.

**DR. SAVITA PAREEK/PATNA/PRAKASH DASH/BHUBANESWAR/MAIL/ASHWAINI/RITESH KAPOOR/0756HRS.**

**MK :: JAIRAJ MP-I**

**16.03.2026**

**REV. CUTTACK MEDICAL FIRE**

In Odisha, at least ten people were killed after a major fire broke out at the Trauma Care Centre of SCB Medical College and Hospital in Cuttack in the early hours today. Around eleven hospital staff members sustained burn injuries while rescuing patients. Officials said the fire broke out around 3 this morning on the first floor of the Trauma Care department,

reportedly due to a suspected short circuit.

Chief Minister Mohan Charan Majhi, along with Health Minister of Odisha Mukesh Mahaling, rushed to the spot and reviewed the situation. The Chief Minister said that 10 persons have killed and he announced ex-gratia of 25 lakh rupees for the next of kin of each deceased and directed officials to ensure proper treatment of the injured.

Most of the deceased were patients admitted to the Trauma Care ICU. Following the incident, fire safety systems were activated and three fire tenders were pressed into service to control the blaze. Fire personnel, hospital staff, police and attendants worked together to evacuate patients and shift them to other departments. Critically ill patients have been moved to the New Medicine ICU.

**PRAKASH DASH/BHUBANESWAR/MAIL/0750 HRS.**

**MK MP-I 16.03.2026**

**JAISHANKAR- CYPRUS FM**

External Affairs Minister S Jaishankar met his Cyprus counterpart Constantinos Kombos in Brussels. In a social media post, Dr Jaishankar said that they discussed ways to further strengthen the strategic partnership and exchanged views on the situation in West Asia. He added that he appreciated Cyprus support in advancing engagement between the European Union and India, especially as Cyprus currently holds the Presidency of the Council of the EU.

**<><>ADITYA/0636HRS**

**GK::DIVYA DPP 16.03.2026**

**LS - SITHARAMAN**

The government will launch a revamped version of the Stand-up India scheme to provide more benefit to SC, ST and Women entrepreneurs across the country. Replying to supplementaries during Question Hour in the Lok Sabha today, Union Finance Minister Nirmala Sitharaman said, the Stand-up India scheme, which was launched in April 2016, came to an end in March last year. She said the scheme was studied by NITI Aayog and

other department and it is being redrafted to provide more benefits to beneficiaries.

**(Byte - Nirmala Sitharaman)**

The objective of the Stand-up India scheme was to facilitate bank loans between ten lakh to one crore rupees to SC or ST borrowers and at least one-woman borrower per bank branch of all scheduled commercial banks.

**<><>DIPENDRA/ANAND/1151**

**GAURAV DP-I**
**16.03.2026**
**ECI-WB TRANSFERS**

The Election Commission has transferred four senior police officers in West Bengal including the Director General of Police (DGP) of the state and Commissioner of Kolkata Police. The Commission has said that the commission has reviewed the poll preparedness in the state and appointed 1992 batch IPS officer, Siddh Nath Gupta as the new DGP of West Bengal. A 1996 batch IPS officer Ajay Kumar Nand has been posted as Commissioner of Kolkata Police.

**SAKLEN/ANKIT/1159**

**GAURAV DP-I**
**16.03.2026**
**REV. PREZ - ODISHA FIRE INCIDENT**

President Droupadi Murmu, Vice President C. P Radhakrishnan and Prime Minister Narendra Modi today expressed grief over the loss of lives in the fire incident at a hospital in Cuttack, Odisha. In a social media post President Murmu extended her condolences to the bereaved families and wished for the speedy recovery of those injured. Mr Radhakrishnan also prayed for the speedy recovery of the injured. Prime Minister Modi also conveyed condolences to those who have lost their loved ones. He also announced an ex-gratia of two lakh rupees from the Prime Minister’s National Relief Fund for the next of kin of each deceased. The injured will be given 50 thousand rupees.

**<><>SAKLEN/ROHAN/ISHANI/1039 HRS**

**GAURAV** **DP-I**

**16.03.2026**

**VP - ODISHA FIRE INCIDENT**

Vice President C P Radhakrishnan today expressed grief over the fire incident at a hospital in Cuttack, Odisha, leading to loss of lives. In a social media post Mr Radhakrishnan extended his condolences to the bereaved families in this hour of grief. The Vice President also prayed for the speedy recovery of the injured.

**<><>ROHAN/ISHANI/1007 HRS**

The notification for the Assembly elections in Assam, Keralam and Puducherry will be issued today.

Yesterday, the Election Commission of India had announced that Assembly elections in Assam, Keralam, Puducherry and Tamil Nadu will be held in a single phase, while polling in West Bengal will take place in two phases. Announcing the poll schedule in New Delhi yesterday, Chief Election Commissioner Gyanesh Kumar said voting in Assam, Keralam and Puducherry will be held on 9th of April, while in Tamil Nadu polling will take place on 23rd. In West Bengal, voting will be conducted in two phases on 23rd and 29th of April. Counting of votes for all four states and the Union Territory will be held on the 4th of May.

The notification for Tamil Nadu and for the first phase of Assembly polls in West Bengal will be issued on 30th of March. Notification for the second phase of polling in West Bengal will be issued on 2nd of April.